# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 07 జూన్ 2025


## థీమ్ పార్కులో యోగాంధ్ర మార్పు

**రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగ నేపథ్యంలో ఈ నెల 7న తాళ్లపాక అన్నమయ్య సన్నిధిలో నిర్వహించాల్సిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామ కూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 617 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ అన్నమా చార్యులను స్మరిస్తూ తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద జూన్ 9న సో మవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేయ నున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొం దించుకో వాలని అధికా రులకు కలె క్టర్ సూచించారు.



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు...

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



ఈ పవిత్ర పండుగ త్యాగం, నమ్మకం, భక్తి విలువలను ప్రతిబింబిస్తుంది. మన సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేయాలి. మీరు అందరూ ఆనందంగా, సుఖంగా ఈ పర్వదినాన్ని జరుపుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు.

### రాజంపేట రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు

# త్వరగా పూర్తి చేయాలి

**డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా**



**రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవా ర్త**

రాజంపేట రైల్వేస్టేషన్లో అమృత్ భారత్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్త ఆదేశించారు. శుక్రవారం రాజంపేట రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి డిఆర్ఎం పరిశీలించారు. ఈ నెలాఖరులోగా అమృత్ భారత్ పనులను ప్రారంభించే అవకాశం ఉన్నందువల్ల వేగంగా పనులను చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తగా చేసిన అభివృద్ధి పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన రైల్వే రాకపోకల వివరాల డిస్ప్లే బోర్డు పరిశీలించారు. అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం అభివృద్ధి పనులకు సంబంధించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం..

**వివిధ మండలాలలో యోగా శిక్షణా తరగతులు..**



**కడప, జూన్ 6 : ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి

**రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవా ర్త**

ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని.. మతసామరస్యంతో వ్యవహరిస్తూ జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ నెల 7న బక్రీద్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి.. వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో కలెక్టరు అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అయిన అన్నమయ్య జిల్లాలో ఇటీవల మదనపల్లి నిర్వహించిన హనుమాన్ శోభా యాత్ర శాంతియుతంగా జరిగింది. అదే స్ఫూర్తితో శనివారం బక్రీద్ పండుగ కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి చట్టాన్ని ఉల్లంఘించకుండా, శాంతియుతంగా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా ప్రశాంతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు. వధ చేసే జంతువులను కూడా అత్యంత మానవీయ కోణంలోనే నిర్వహించాలని సూచించారు.
















## వెంకటసుబ్బయ్య మృతికి ఘన నివాళి



బద్వేలు అర్బన్, జూన్ 6, ప్రభాతవార్త

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు, కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పార్టీ శ్రేణుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డి.సీ. గోవిందరెడ్డి మృతుడు వెంకటసుబ్బయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వెంకటసుబ్బయ్య మృతి పార్టీకి తీరనిలోటు. ఎంతో ప్రతిబద్ధతతో పనిచేసే యువ నాయకుడిని మేం కోల్పోయాం. ఇంత చిన్న వయసులో ఆయన మరణించడం హృదయాన్ని కలిచివేస్తోందన్నారు. పార్టీ తరఫున వారికి అండగా ఉండే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెన్న కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డుకు...

చిన్నమండెం జూన్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 10 వ తరగతిలో 567/600 మార్కులు సాధించిన గంజల జగన్నాథ్ (బిసి,బి)570/600 మార్కులు సాధించిన పాలగిరి సంజయ్(యస్‌సి)లు ప్రభుత్వం అందజేసే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. వారికి ప్రభుత్వం అవార్డుతో పాటు 20 వేల రూపాయలు నగదు బహుమతి అందజేస్తుందని చెప్పారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాలు అభినందించారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగను నిర్వహించుకోండి



ముద్దనూరు, జూన్ 06, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముస్లిం సోదరులు శాంతియుతంగా వారి సంస్కృతి సంప్రదాయపద్ధంగా శాంతియుత వాతావరణంలో శనివారం నాడు బక్రీద్ వేడుకలను నిర్వహించుకోవాలని శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాలయ ఆవరణలోఎమ్మార్వో వరద కిషోర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారిని పరిపూర్ణ అరుంధతి ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఒంటె, ఆవు వంటి జంతువులను బలి చేయరాదని, కోవిడ్ నియమాలను తప్పక పాటించాలని ముస్లిం మత గురువులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, వెటర్నరీ వైద్యాధికారి హిమబిందు, వీఆర్వో రాజశేఖర్ నాయుడు, ముస్లిం మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మండలానికి ఐదు ప్రతిభ అవార్డులు



తంబళ్లపల్లె జూన్ 6 ప్రభాతవార్త :

మండలానికి 2024, 2025 విద్యా సంవత్సరంలో టెన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ప్రతిభ అవార్డులు వచ్చినట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్ విద్యార్థులు వాహిద్ 575/600, నవీన్ కుమార్ రెడ్డి 589/600, పల్లవి 573/600, తంబళ్లపల్లె హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని హిమబిందు 575/600, గోపి దిన్నె హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని జోష్ణవి 558/600 విద్యార్థులు ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభ అవార్డుల ఎంపికపై విద్యార్థులకు, తల్లి దండ్రులకు శుభాకాంక్షలతో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందం, తంబళ్లపల్లె, గోపి దిన్నె హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందానికి ప్రశంసలు జల్లు కురిపిస్తూ భవిష్యత్తులో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ లు వీరాంజనేయులు, శివకుమార్లు ఆకాంక్షించారు.

## నేటి నుంచే వరాలిచ్చే నాగారపమ్మ తల్లి జాతర మహోత్సవం

సుండుపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బండకాడ ఈడిగపల్లె గ్రామంలో వెలసిన నాగారపమ్మ తల్లి జాతరను శనివారం నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుణాల సందర్భంగా శనివారం, ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. సోమవారం రోజున ఉదయాన్నే పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలియజేశారు. తదనంతరం అభిషేకములు, బోనాలు మరియు రాత్రికి విద్యుత్ దీపాలంకరణతో, మేళతాళములతో, చెక్కభజనలతో చాందిని బండ్లతో నిండు తిరుణాల జరుపుతున్నట్లు వారు తెలిపారు. భక్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని జాతరను తిలకించవలసిందిగా వారు కోరారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్లకు ఇద్దరు ఎంపిక

తంబళ్లపల్లె జూన్ 6 ప్రభాతవార్త :



మండలం నుండి ఇద్దరు ప్రభుత్వ ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్లకు ఎంపికైనట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్ విద్యార్థి అర్షద్, తంబళ్లపల్లె హై స్కూల్‌కు చెందిన మధుప్రియలు ఎన్ఎమ్ఎమ్ఎస్ అర్హత పరీక్షల్లో ఎంపికైనట్లు చెప్పారు. వారి ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించిన మోడల్ స్కూల్, తంబళ్లపల్లె హైస్కూల్ అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## రాజంపేటలో అర్ధరాత్రి టింబర్ డిపో దగ్ధం

రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం ప్రధాన రహదారిలోని ఓ టింబర్ డిపో అర్ధరాత్రి దగ్ధమైన సంఘటన జరిగింది. గురువారం రాత్రి టింబర్ డిపోను మూసివేసి, విద్యుత్ ఫీజులు తీసివేసి యజమాని హరికృష్ణ ఇంటికి వెళ్ళాడు. అర్ధరాత్రి టింబర్ డిపో కాలిపోతుందని సమాచారంతో అక్కడికి చేరుకున్నాడు. రెండు అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలు అదుపు చేశాయి. డిపోలో పెద్ద ఎత్తున కడప నిల్వ ఉందని తెలిపారు. వ్యాపారంలో సరిపోని వారే ఈ పనికి పాల్పడి ఉంటారని ఆరోపించారు. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌కు ఏమాత్రం అవకాశం లేదని తెలిపారు. లక్షలు విలువ చేసే కలప మొత్తం దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జనసేన నేత శ్రీనివాసరాజు సంఘటన స్థలానికి చేరుకొని బాధితున్ని పరామర్శించారు.



## పకడ్బందీగా డీఎస్సీ పరీక్షలు

కురబలకోట జూన్ 6 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన DSC 2025 పరీక్షలు అన్నమయ్య జిల్లా నందు గల కురబలకోట మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఈ రోజు నుండి 06 ఉదయం ఒక్క సెషన్, మధ్యాహ్నం ఒక్క సెషన్ ప్రారంభమయ్యాయి. రెండు కాలేజీ లలో త్రాగు నీరు, టాయిలెట్, మొబైల్ ఫోన్ కస్టడీ రూమ్, ఆరోగ్య సమస్యలకు హెల్త్ డిపార్మెంట్ వాళ్ళు, బందోబస్తు, ఎస్కార్ట్ మరియు 144 సెక్షన్ మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయి DSC 2025 అభ్యర్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చక్కగా నిర్వహించడం జరిగిందని మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ విశ్వం ఇంజనీరింగ్ కాలేజీల డిపార్మెంటల్ ఆఫీసర్లు కే. ద్వారకనాథ మండల విద్యాశాఖ అధికారి కురబలకోట రెడ్డిశేఖర్ మండల విద్యాశాఖ అధికారి బికొత్తకోట వారు తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ డివైస్ లు అనుమతించకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు DSC 2025 నిర్వహించడం అయినది. ఈ DSC 2025 పరీక్షలు ఈ నెల చివరి వరకు నిర్వహించబడునని తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 160 గాను 138, మధ్యాహ్నం 160 గాను 144 హాజరయ్యారు. మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉదయం 200గాను 166, మధ్యాహ్నం 200 గాను 157 హాజరయ్యారు.

## మిట్స్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కురబలకోట జూన్ 6 ప్రభాతవార్త



మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవంను జరుపుకున్నారు. కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు విద్యార్థులకు పర్యావరణం ప్రాముఖ్యత మరియు వాటి వినియోగాలపై అవగహన పెంచడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. నాగేంద్ర నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, పించ డ్యామ్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సహజ, మానవ నిర్మిత అంశాలన్నీ కలిపి ఒక జీవి యొక్క జీవితాన్ని ప్రభావితం చేసే వాతా వరణమే పర్యావరణం అన్నారు. నేల, నీరు, గాలి మానవ మనుగడకు అత్యంత అవశ్యకాలు అని అన్నారు. ఈ మూడూ ఇప్పుడు కలుషితం అవుతూ ఉండడం భూమి మీద ఉన్న సకల జీవరాశికీ ప్రాణసంకటం అయ్యింది అని అన్నారు. పర్యావరణంలోకి విడుదల అవు తున్న ఇతర కాలుష్య కారకాలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణ వ్యవస్థల్ని మరింతగా ధ్వంసం చేస్తున్నాయి అని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమర్థంగా ఎదుర్కోడానికి ప్రపంచ దేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొందాం అనే నినాదంతో ఈ సంవత్సరపు పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్య రాజ్య సమితి కోరింది అని అన్నారు. వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ చేరడంవల్ల వాతావరణం వేడెక్కి దాని ఉష్ణోగ్రత పెరిగిపోతోంది అని, కాలుష్యం పెరగడంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని అన్నారు. విద్యార్థులు వీటిని దృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్. దీపంకర్ రోయ్, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ పూజారి రాజేష్, ఫాకల్టీ కో ఆర్డినేటర్ వీరేష్, అనిత తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.

## బక్రీద్ పండుగకు ఈద్గా ముస్తాబు

రామసముద్రం జూన్ 6 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా మండలంలో శనివారం రోజు జరగబోయే బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈద్గాహ్ కమిటీ సభ్యులు మత పెద్దలు, మతగురువులు పేర్కొన్నారు. శనివారం బెంగళూరు శ్రీనివాసపురం రోడ్డులో ఉన్న ఈద్గాహ్ వద్ద జరగబోయే ఈద్ ఉల్ జుహ ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9 గంటలకు దిగువపేట నుండి ఈద్గాహ్ వరకు ర్యాలీ గా వెళ్లి నమాజ్ ఉంటుందన్నారు. త్రాగునీరు, వజూ నీరు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయని, వృద్ధులు వికలాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈద్గాహ్ వద్ద పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో తమతమ వాహనాలను పార్క్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. నమాజ్ కు వచ్చే వారు తమ వెంట జానిమాజ్ తీసుకోరావాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది. అదేవిధంగా ఈద్గాహ్ వద్ద నమాజ్ 9గంటలకు మండలం లోని చెంబకూరు, తిరుమలరెడ్డిపల్లె, నడింపల్లె, ఊల పాడు, గొల్లపల్లె లోని ముస్లిం సోదరులు మస్జిద్ లో ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని మత గురువు,తెలిపారు. పాల్గొన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రవికుమార్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవార్త



రాజంపేట రాయచోటి రహదారిలోని పాలెం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. వాహనం ఢీకొనడంతో ఆటో తోలుతున్న డ్రైవర్ రోడ్డుపక్కనే పడి తలకు బలమైన గాయం కావడంతో దుర్మరణం చెందాడు. మృతుడు చిన్నమండెం మండలం చల్లవారిపల్లెకు చెందిన నాగేంద్రగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వానికి తరలించారు.

## బాలికకు నివాళులు

చిన్నమండెం జూన్ 6 ప్రబాతవార్త:



బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియం నందు నిర్వహించిన విజయోత్సవ సందర్బంగా జరిగిన తొక్కిసలాటలో చిన్నమండెం మండలం వండాడికు చెందిన దివ్యాన్సి (14) మృతి చెందింది. బాలిక భౌతిక కాయాన్ని వారి స్వగ్రామంనకు తీసుకువచ్చారు. దివ్యాన్సి భౌతిక కాయాన్ని శుక్రవారం జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు.బాలిక మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబాన్ని దేవనాథ రెడ్డి ఓదార్చారు. అలాగే దేవాన్సీ మృతి పట్ల వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముసల్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు రంగారెడ్డి, రెడ్డి శేఖర్‌రెడ్డి, శివారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

చిన్నమండెం జూన్ 6 ప్రబాతవార్త:

స్థానిక గ్రంథాలయంలో గ్రంథపాలకుడు ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ (40రోజులు) వరకు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఘనంగా ముగిశాయి, ఈ వేసవి విజ్ఞాన శిబిరాలలో పాల్గొన్న విద్యార్థులకు రకరకాల ఆటల పోటీలు మరియు చదవడం మాకిష్టం అనే కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగినది, ఈ సందర్భంగా గ్రంథాలయము అందరికీ అందుబాటులో ఉంటుందని అందరూ గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవాలని గ్రంథ పాలకుడు ఆంజనేయులు రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు తల్లిదండ్రులు, గ్రంథాలయ అధికారి పాల్గొన్నారు.



## అర్ధనగ్న ప్రదర్శలో అవుట్‌సోర్సింగ్ కార్మికులు



అర్ధనగ్న ప్రదర్శనలో కార్మికులు

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

సమస్యల పరిష్కార దిశగా మున్సిపాలిటిలోని ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అర్ధనగ్నంతో నిరసనలు వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు రెండు రోజులుగా సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం కార్మికసంఘం నాయకులు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా ఉన్న సర్వీసులో ఉన్నవారిని రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతిభను పట్టి వేతనాలు పెంచాలని, పనిసమయం 8గంటలకే పరిమితం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ఆది, పండగ, ప్రభుత్వ సెలవులకు వేతనాలు చెల్లించాలన్నారు. హెచ్‌ఆర్‌సి పాలసీని వర్తింప చేయాలన్నారు.

## పర్యావరణాన్ని రక్షిస్తేనే మనుగడ



మొక్కలు నాటుతున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

పర్యావరణాన్ని రక్షిస్తేనే పర్యావరణ మనుగడను రక్షిస్తుందని గ్రామజ్యోతి సొసైటి అధ్యక్షురాలు సుబద్ర తెలిపారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూఆర్ఐ, ఆంధ్రాచాప్టర్, ఎస్‌సిఐ ఇండియా పిలుపు మేరకు గ్రామ జ్యోతి సొసైటి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పర్యావరణంపై అవగాహన పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. మానవుని జీవితంలో పర్యావరణ అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పెంపొందిస్తే కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చునన్నారు. మొక్కలను విరివిగా నాటి పెంపొందించాలన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి పద్మావతి, భాగ్యలక్ష్మి, రెడ్డిశేఖర్, శివ, రాఘవ, మహిళలు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ధర్నా




ధర్నా చేస్తున్న ఏఐటియుసి నాయకులు

మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :

మదనపల్లె మున్సిపాలిటిలో పనిచేస్తున్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంభశివలు డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదునెలల వేతనాలు చెల్లించాలని శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఐదు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో కుటుంబ పోషణ కూడా చాలా కష్టతరంగా మారిందన్నారు. జిల్లా ప్రీ ఆడిటర్ నిర్లక్ష్యం కారణంగానే కార్మికులకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నట్లు తెలిపారు. జిల్లాకలెక్టర్ చొరవ చూపి పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, మురళి, సురేష్‌కుమార్, మస్తాన్, చలపతినాయుడు, సంజీవ, ముభారక్, తిరుమల, జానకి, దేవా, వాసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు టీఓటి శిక్షణ కార్యక్రమం



రాజంపేట అర్బన్ జూన్ 6 ప్రభాతవా ర్త

రాయచోటిలోని డిపిఎం కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన ట్రెయిన్ ఆఫ్ ట్రైనర్స్ టీఓటి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఈవీసీ శ్రీ విజయ్ కుమార్ పాల్గొని నేచురల్ ఫార్మింగ్ వెనుక ఉన్న సైన్స్ గురించి వివరించారు. నేచురల్ ఫార్మింగ్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలంటే వ్యవసాయ శాఖ మరియు ఇతర సంబంధిత విభాగాలతో టైఅప్ కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే మార్కెటింగ్, పిఎండిఎస్ మోడల్ గురించి స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ శ్రీ బి చంద్ర నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై, ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని తెలియజేశారు. చంద్రశేఖర్ సర్ మాట్లాడుతూ ఎస్ హెచ్‌జి, విఓ సభ్యులతో సమన్వయం చేసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు, ఏపీ సీఎంఏఎఫ్ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యులకు డైరెక్టర్లుగా ఇద్దరికీ అవకాశం

మైదుకూరు, జూన్ 06, ప్రభాతవార్త :



జనసేన పార్టీ తరపున డైరెక్టర్లుగా కార్తిక పందిటి, మరియు భరత్ గోగు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.ఈ గొప్ప అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కి జనసేన మైదుకూరు ఇంచార్జి పందిటి మల్హోత్రాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ అవార్డుల్లో సుండుపల్లె ఉన్నత పాఠశాల ప్రభంజనం

సుండుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్ఎస్సి 2024, 25 బ్యాచ్ విద్యార్థులకు ఇవ్వబోతున్న ప్రతిభ అవార్డుల్లో సుండుపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి విద్యార్థులు నలుగురు శ్రీధర్, సత్య కుమారి,రాజు, గాయత్రి అవార్డుకు ఎంపికయ్యారు ప్రతి మండలానికి ఆరు ప్రతిభ అవార్డులు ఇవ్వనుండగా అందులో నలుగురు సుండుపల్లె విద్యార్థులు ఎంపికయ్యారు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి షాకిర బేగం గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి మంచి మార్కులు సాధించి అవార్డులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు వీరికి ప్రభుత్వం రూ 20,000 నగదు బహుమతి అందజేయనుంది ఈ అవార్డుల కార్యక్రమం ఈనెల తొమ్మిదవ తేదీన జిల్లా కలెక్టర్ల చేతిమీదుగా జరుగబోతోంది.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

### ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు

సుండుపల్లె, జూన్ 6, ప్రభాతవార్త:



మండలంలోని బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు సుండుపల్లె ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అదా (బక్రీద్) త్యాగానికి, భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని తీసుకురావాలని, ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగల సందర్భంగా వదంతులు, పుకార్లను నమ్మకూడదని తెలియజేయాల్సిన బాధ్యత మత పెద్దలదేనన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో వీడియోలను గాని, వార్తలుగాని, షేర్ చేసే ముందు నిజమా కాదా తెలుసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల గ్రూపులలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసిన వారి పై ఆయా గ్రూప్ అడ్మిన్లపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లి జూన్ 6 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో మిగిలిన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ ఎంఈసి సిఇసి గ్రూపుల్లో చేరుటకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజకుమార్ తెలిపారు ఈనెల 20 తేది లోపు ఆన్లైన్లో దరఖాస్తులు పూర్తి చేసుకోవచ్చున్నారు పూర్తిచేసిన ఆన్లైన్లో దరఖాస్తులను కళాశాలలో అందజేయాలన్నారు ఈ మార్చిలో పదో తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు.

## మండలం నుంచి ప్రతిభ అవార్డుకు ఎంపిక

లక్కిరెడ్డిపల్లి : జూన్ 06 ప్రభాతవార్త



2024, 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సోమవారం 9వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటి నందు ప్రతిభ అవార్డులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేస్తున్నట్లు ఎంఈఓ 1 చక్రే నాయక్ తెలిపారు. 583 మార్కులతో మండల ఫస్ట్ సాధించిన విశ్వభారతి పాఠశాల విద్యార్థిని షేక్ అర్షియ, దేవలంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవులకుంట కిషోర్ బాబు, జాండ్రపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నకొండ తానీష్, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఉడుము షణ్ముఖ రాయల్, నలంద పాఠశాల విద్యార్థి సంకల సాల్మన్ రాజ్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈనెల 9వ తేదీన రాయచోటి నందు కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా మీదుగా ప్రతిభా అవార్డు 20000 రూపాయలు నగదు, ప్రశంసా పత్రాని అందుకుంటారని ఆయన తెలియజేశారు.

## వంట ఏజెన్సీలకు శిక్షణ కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి : జూన్ 06 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ సభ భవనంలో శుక్రవారం పి.ఎం. పోషణ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంకు సంబంధించి మండల స్థాయి వంట ఏజెన్సీలకు శిక్షణ కార్యక్రమంను మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఎంపీడీవో ఉషారాణి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన మెనూ పై వివరించారు. పాఠశాల వంట నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం వంట ఏజెన్సీ వారికి మండల స్థాయి వంట పోటీలు నిర్వహించారు. ఈ వంట పోటీలలో గెలుపొందిన వారికి మొదటి మూడు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో ఉషారాణి, ఎంఇఓ 2 వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు సుబ్బారాయుడు, సీఆర్పీలు రామ్మోహన్, శశికళ, చంద్రకళ, మల్లి కార్జున, వంట ఏజెన్సీలు, తదితరులు పాల్గొన్నారు.

## 13న వెలిగల్లు ఉద్యానవనంలో యోగాంధ్ర



గాలివీడు, జూన్ 6(ప్రభాతవార్త):

ఈ నెల 13వ తేదీన జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులతో కలిసి వెలిగల్లు ఉద్యానవనంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి, జిల్లా ఉపాధి హామీ పీడీ వెంకటరత్నం, టూరిజం అధికారి నాగభూషణం పేర్కొన్నారు. శుక్రవారం వారిరువురు ఎంపీడీఓ జవహర్‌బాబుతో కలిసి గాలివీడు మండలంలోని వెలిగల్లు ఉద్యానవనం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగా ద్వారా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ప్రశాంతంగా జీవించగలరని అన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఒత్తిడిని తగ్గించడానికి, అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించడానికి సహాయపడుతుందన్నారు. యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలన్నారు. యోగాంధ్ర మాస వేడుకలలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాలతో జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి ప్రతి ఒక్కరికీయోగాపై అవ గాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో ముగిసిన సమ్మర్ క్యాంపు

ప్రొద్దుటూరు జూన్ 6 ప్రభాతవార్త

పట్టణం వసంతపేట పురపాలక ఉన్నత పాఠశాలలో రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపునకు హాజరయిన విద్యార్థులకు నిర్వహించిన పద్యపఠనం చిత్రలేఖనం, జీరాఫీ చెస్ మొదలగు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి వసంతపేట పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురప్ప ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత డి.కె. చదువుల బాబు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి రచయిత జింకాసుబ్రమణ్యం, రాయలసీమ యూనివర్సిటీ లైబ్రేరియన్ యన్ గంగాదరరెడ్డి అతిధులుగా హాజరయ్యారు. చదువు గొప్పదనం గురించి పుస్తకాల పఠనం ఆవశ్యకతను గురించి, జీవితంలో క్రమశిక్షణ అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. సమ్మర్ క్యాంపులో పని చేసే రిసర్చ్ పర్సక్ లు డికె చదువుల బాబు గంగాధరరెడ్డి గజ్జల వెంకటేశ్వరరెడ్డి జిరాఫీ కోచ్ నాగార్జున, అరవిందలకు ప్రధానో పాధ్యాయులు గురప్పలకు, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు సిబ్బంది. రెహ్మాన్ ఖాన్, శారద విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# లక్ష్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు



**ప్రొద్దుటూరు జూన్ 6 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా లక్ష్యయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు ప్రముఖ గుండె చికిత్స నిపుణులు డాక్టర్ పాతకోట శ్రీనాథరెడ్డి కంటి వైద్య నిపుణులు డాక్టర్ హరితలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులో నూతనంగా నిర్మించిన భవనంలో అత్యాధునికంగా లక్ష్యయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తమ కార్డియాలజీ ఆస్పత్రిలో సేవలను ఆదరించి తమ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రొద్దుటూరు మరియు కడప జిల్లా ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 12 సంవత్సరాల క్రితం లక్ష్యయ కార్డియాలజీ హాస్పిటల్ ప్రారంభించామని, ప్రొద్దుటూరు ప్రజలకు మరింత సేవలు అందించేందుకు అత్యాధునిక వసతులతో అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించేందుకు లక్ష్యయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామన్నారు. ఈ హాస్పిటల్ ప్రత్యేకత ఏమంటే గుండెకు సంబంధించిన వ్యాధులే కాకుండా అన్ని రకాల వ్యాధులకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎమర్జెన్సీ తో పాటు క్యాజువాలిటీ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. నిరంతరం రెండు అత్యాధునిక ఐసీయూలతో పాటు క్యాతలాబ్ అంజియో గ్రామ్, క్రిటికల్ కేర్ అంజియో ప్లాస్టీ లాంటి ఎన్నో రకాల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. తాము ఇంతవరకు సేవలం గుండె చికిత్స సేవలు అందిస్తున్నామని కానీ ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మల్టీ స్పెషాలిటీ సేవలు అందించాలనేదే తమ ధ్యేయమన్నారు. న్యూరాలజీ పల్మనాలజీ ఆర్థోపెడిక్ జనరల్ సర్జరీ తదితర సేవలు కూడా నిపుణులైన వైద్యులతో అందిస్తామన్నారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉంచామన్నారు. కావున ఇతర దూర ప్రాంతాలకు వెళ్లకుండా మన ప్రాంతంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని ప్రజలు గతంలో లాగే ఆదరించి తమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏం లింగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆసం రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ శికిలిగిరి ఇర్ఫాన్ భాష మరియు పట్టణంలోని ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎ.పి.రవీంద్ర



**మైదుకూరు, జూన్ 06, ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎ.పి.రవీంద్ర ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎ.పి.రవీంద్ర మాట్లాడుతూ ప్రియతమ నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించి పదవికి మార్కెట్ అభివృద్ధికి మంచి పేరు తీసుకురావాలని నాపై బాధ్యతలు పెట్టారు. ఈ బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీకి ఎమ్మెల్యే గారికి ఏలాంటి చెడ్డపేరు తేకుండా పనిచేస్తానని అలాగే మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యేగా మీరు కూడా సహాయ సహకారాలు అందించాలని మీతో పాటు పయనిస్తూ మార్కెట్ యార్డులో మౌలిక సౌకర్యాలు, గిడ్డంగులు, ఇతర అభివృద్ధి పనులు చేయడానికి నేను కూడా బాధ్యతలు తీసుకుంటానని అభివృద్ధికి ప్రభుత్వం తరఫున గ్రాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వ పాలకులు నంద్యాల రోడ్డులో ఉన్న సొంత బద్వేల్ రోడ్డు గగ్గితిప్ప దగ్గర ఏర్పాటు చేశారు. అక్కడ రైతులు, సంతలో వ్యాపారానికి పశువుల యజమానులు అనేక ఇబ్బందులను ప్రత్యక్షంగా పుట్టా సుధాకర్ యాదవ్ చూశారని ఆ ఇబ్బందులు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ఉండకూడదని ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే సొంత యధావిధిగా నంద్యాల రోడ్డులో ఇచ్చిన మాట ప్రకారం మన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మార్చడం జరిగింది. ఇంకా గత పాలకులు మార్కెట్ యార్డులో తిష్ట వేసి రైతులకు ఉపయోగపడకుండా గిడ్డంగుల్లో పైపులు పెట్టి అలాగే ఉంచారని వాటిని ఎమ్మెల్యే ఆదేశాలతో వేలంపాట నిర్వహించి ఖాళీ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు కడప హరి ప్రసాద్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పందిటి మలహోత్ర, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డ్ ప్రభుత్వ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలి



**దువ్వూరు, జూన్ 06, ప్రభాతవార్త:**

నూతనంగా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా నియమించిన రవీంద్ర, సభ్యులందరూ కలిసి యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని నియోజికవర్గ జనసేన నాయకుడు పాశం లక్ష్మీ నరసయ్య అన్నారు. శుక్రవారం పాలకవర్గం ప్రమణాస్వీకారం సంధర్భంగా చైర్మెన్ రవీంద్రను, డైరెక్టర్‌లను, ఇతర సభ్యులను ఆయన అభినందనలు తెలిపారు. అలాగే మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం సంతోషదాయకం అన్నారు. వీరి హయాంలో మైదుకూరు మార్కెట్ యార్డ్ దినదినాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు కొండయ్య, రామచంద్రుడు, గోపాల్, జయరాం పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

### గ్రంధాలయ అధికారిణి వనజ కుమారి




**వేంపల్లె: జూన్ 06(ప్రభాత వార్త):**

స్థానిక గ్రంధాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శిక్షణ తరగతులు ఘనంగా ముగిసిన గ్రంధాలయ అధికారిణి వనజ కుమారి అన్నారు. శుక్రవారం ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 28న ప్రారంభమైన ఈ శిబిరం జూన్ 6 వ తేదీ వరకు నిర్వహించినట్లు తెలిపారు. పాల్గొన్న విద్యార్థులకు రకరకాల ఆటల పోటీలు, చదవడం మాకిష్టం ద్వారా బహుమతులు ప్రదానం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు వెంకట రామిరెడ్డి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల పెరుగుదల అరికడదాం

### సబ్ యూనిట్ అధికారి, ఇండ్ల సుబ్బరాయుడు

**సిద్ధవటం జూన్6 ప్రభాతవార్త:**

మలేరియా వ్యతిరేక, నివారణ మాసోత్స వాలు, సందర్భంగా పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి, మండల కేంద్రమైన సిద్ధవటం దిగువ పేట, గాంధీ వీధిలో శుక్రవారం దోమ్మల పెరుగుదల అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు శుక్రవారం మాట్లాడుతూ జూన్, 1 తేదీ,నుండి, 30 తేదీ వరకు మలేరియా వ్యతిరేక,, మా సో త్స వాలు సందర్భంగా దోమలు కుట్టడం వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ ఫైలేరియా వండి జ్వరాలు సోకే ప్రమాదం ఉందని దోమలు, పుట్టకుండా, మరియు కొట్టకుండా, మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ గృహాల చుట్టూ నీరు నిల్వ ఉన్నచో లార్వా ఉత్పత్తి చెంది దోమలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని దోమల నివారణ కొరకై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి పరిశుభ్రంగా పెట్టుకోవాలని తెలిపారు కరోనా, పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించి మాస్కు ధరించాలని సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, పద్మావతి, మోలాలి, హెల్త్ అసిస్టెంట్, వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది, లోకేశ్వరి, శారద, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ముగ్గురిపై చేసిన విమర్శల మాటేమిటి

### మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా



**ప్రొద్దుటూరు జూన్ 6 ప్రభాతవార్త**

పట్టణానికి సంబంధించి ప్రముఖ సంస్థ అయిన అంజుమన్ కమిటీని తాను ఎప్పుడు విమర్శించలేదని ఆ కమిటీలోని ముగ్గురిపై చేసిన విమర్శలపై సమాధానం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా తెలిపారు. నూతనంగా ఎన్నికైన అంజుమన్ కమిటీ అధ్యక్షుడు వీఎస్ ముక్తియార్, లాయర్ దాదాపీర్, ఇనయతుల్లా మినహా మిగతా సభ్యులందరికి తాను శుభాకాంక్షలు చెబుతున్నానన్నారు. వీరిపై పలు ఆరోపణలు ఉన్నాయన్నారు. తాను చేసిన విమర్శలపై సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేశారన్నారు. నిబంధనల ప్రకారం అంజుమన్ కమిటీ అధ్యుడి ఎన్నిక జరగలేదని తెలిపారు. ఇస్లాంపురం మసీదులో ఎందుకు అనౌన్స్మెంట్ చేయలేదు. నిబంధనల ప్రకారం ఎన్నిక చేయలేదని ప్రశ్నించారు. అంజుమన్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న వారు రాజకీయాల్లో ఉండకూడదని మొదటి నియమంలోనే ఉందన్నారు. 2016లో అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్గా ఉన్న ముక్తియార్ వక్ఫ్ బోర్డు సీఈఓ షోకాజు నోటీసు ఇవ్వగా కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నది వాస్తవమని ఆధారాలు చూపించారు. మోడంపల్లె మసీదుకు సంబంధించి సర్వే నంబర్ 565లోని 73 సెంట్ల స్థలాన్ని అమ్మడం జరిగిందని, అందులో ఐదు మంది పేర్లు ఉన్నాయన్నారు. విచారణ జరిపిన అనంతరం డీఎస్పీ లాయర్ దాదాపీర్ పేరును ఏ2గా కేసులో చేర్చారన్నారు. దీనిపై దాదాపీర్ క్వాష్ పిటీషన్ వేశారన్నారు. దస్తగిరిపేటలో అందరూ చందాలు వేసి కొనుగోలు చేసిన ఫరూఖియా ఎడ్యుకేషనల్ ఓరియంటల్ సొసైటీని ఇనయతుల్లా అమ్ముకున్నారని పత్రాలను చూపించారు. ముక్తియార్ ప్రధాన అనుచరుడైన మండి అబ్దుల్ ఖాదర్ ఇందులో సాక్షి సంతకం చేశారన్నారు. నీవు ఏమైనా దేవీ పుత్రుడువా..తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన ప్రస్తుతం అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ ముక్తియార్ దేవీ పుత్రుడా అని ఆయిల్ మిల్ ఖాజా ప్రశ్నించారు. గతంలో పలు రకాల ఆరోపణలతో త్రీటౌన్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారన్నారు. ఆయన ఏదో దేవీ పుత్రుడు అయినట్లు తనను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. ఆయన హయాంలో ముస్లిం మైనారిటీలకు సంబంధించి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని కోరారు. బాషా అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్గా ఉన్నప్పుడు ఈద్గాను, మసీదును అభివృద్ధి చేశారన్నారు. కేవలం అధికార పార్టీ బలంతోనే ముక్తియార్ మళ్లీ రాజకీయాలను పూసి అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారన్నారు. ఆస్తులను అమ్ముకున్న వారు సరఫరస్ లుగా ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. సమావేశంలో చాంద్ బాషా, గైబుసా, ఇద్రుస్, ఖదీర్ బాషా లు పాల్గొన్నారు.

## కలికిరి తహసీల్దారుకు కలెక్టర్ ప్రశంసలు

**కలికిరి, జూన్ 6, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్‌ని అభినందించి ఉత్తమ పురస్కారం అందజేశారు. మండలంలోని పారపట్ల పంచాయతీలో 40 కుటుంబాలు గత 20 సంవత్సరాలుగా దారి సమస్యతో ఇబ్బందులు పడేవారు. గతంలో ఎంత మంది జిల్లా స్థాయి అధికారులను, మండల స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. ఇటీవల పారపట్లలో జరిగిన రెవెన్యూ సదస్సు కు జిల్లా కలెక్టర్ హాజరుకావడం, ఆ సదస్సులో సమస్యను పరిష్కరించాలని 40 కుటుంబాల రైతులు మొరపెట్టుకున్నారు. ఈ సమస్యపై మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ రైతులతో సమావేశమై దారికి స్థలం ఇవ్వాలని రైతులను కోరారు. దీంతో రైతులు ముందుకు వచ్చి దారి సమస్యకు తమ భూమి ఇస్తామని భూమి రావడంతో దారి సమస్య పరిష్కారం అయ్యింది. పరిష్కారానికి మహేశ్వరీభాయ్ కృషి చేయడంతో కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ కలెక్టరు ప్రశంసా పత్రం అందజేయడంతో భాద్యత పెంచిందని రెవెన్యూ, రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపుతానన్నారు.



## మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది

### బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :**

11ఏళ్ళ ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనలో రాష్ట్రంతో పాటు దేశం అభివృద్ధి చెందిందని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. శుక్రవారం మదనపల్లెలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సాయిలోకేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేసిందన్నారు. కేంద్రం నిధులతో రాష్ట్రం కూడా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా నేషనల్ హైవేరోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల ప్రజలు అన్ని విధాల బాగుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల క్రిష్ణమూర్తి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరాజు, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, బండి ఆనంద్, పిల్లస్వామినాయక్, మండల అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, జగన్, క్రిష్ణప్ప, పూలనాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పురష్కారానికి విద్యార్థిని ఎంపిక

### కలెక్టర్‌చే పురష్కారం అందజేత

**మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :**



మదనపల్లె నుండి జనరల్ కేటగిరిలో ప్రతిభ పురస్కారానికి విద్యార్థిని రుద్రయ్యగారి తేజస్విని ఎంపికైంది. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ఈ పురష్కారం అందుకోనన్నది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గారూ 989మార్కులు సాధించినందుకు జనరల్ కేటగిరిలో ప్రతిభ పురష్కారానికి రుద్రయ్యగారి తేజస్విని ఎంపిక చేశారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలనోన సుధా కన్వన్షన్ హాల్‌నందు జరిగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ పురష్కారం ప్రధానం చేయనున్నారు. ఈసందర్బంగా విద్యార్థిని తేజస్విని మాట్లాడుతూ తనను ప్రభుత్వం గుర్తించి ప్రతిభ పురష్కారానికి ఎంపిక చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన ప్రతిభకు కారణమైన కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యతులోనూ మరింత బాధ్యతగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు రుణపడి ఉంటానన్నారు.

## శీలం వనజ ప్రమాణ స్వీకారం



**బ్రహ్మంగారి మఠం జూన్ 06 ప్రభాతవార్త :**

మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహా గౌడ్ సతీమణి శీలం వనజ శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వనజ, నరసింహా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుండి మేము మా కుటుంబ సభ్యులు మా కులం సంఘం సభ్యులు ఎనలేని కృషి చేశామని మా సేవలను గుర్తించి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాకు ఈ పదవిని అప్పగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇది మహిళా సాధికారతకు ఒక నిదర్శనం లాంటిదనీ వారు మాపై పెట్టిన నమ్మకంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతుల కోసం కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేకి మైదుకూరు మార్కెట్ యార్డ్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.అనంతరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం వనజ నరసింహా గౌడ్ ను మండల అధ్యక్షులు చెన్నుపల్లే సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు యస్ఆర్ శ్రీనివాసులరెడ్డి,యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి,సాంబశివ రెడ్డి,పూజ శివయ్య,బోలా శ్రీను, శీలం నరేంద్ర విజయ్ కులాయి స్వామి, ఘనంగా సత్కరించారు.

## సమ్మర్ క్యాంప్ విజేతలకు బహుమతుల ప్రధానం



**కడప కార్పొరేషన్ జూన్ 6 ప్రభాతవార్త:**

యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్, మోటివేషన్ క్లాస్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మాథ్స్, క్యూబ్ గేమ్, డాన్స్ లో విద్యార్థులు క్లాస్లో నిర్వహించారని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్. అమీరుద్దీన్ తెలిపారు. శుక్రవరం కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్. అమీరుద్దీన్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు తేదీ. ఏప్రిల్ 28 నుండి జన్ 6 తేదీ వరకు 40 రోజుల పాటు నిర్వహించామన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, కథలు వ్రాయడం, కథలు చెప్పడం వంటి పోటీలల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులను కార్యదర్శి అమీరుద్దీన్, రిసోర్స్ పర్సన్ భారతి, డిప్యూటీ లైబ్రెరియన్, పవన్ కుమార్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లైబ్రెరియన్ జేమ్స్, సురేష్, సిబ్బంది రమణ, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడు విధ్యార్థికి ప్రతిభా అవార్డు

**దువ్వూరు, జూన్ 06, ప్రభాతవార్త:**




2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతీ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విధ్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డులు ప్రకటించింది. అందులో భాగంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న ట్రైనింగ్ సోర్స్ పధకం కింద గుడిపాడు విధ్యార్థి జితేంద్రకు ప్రతిభా అవార్డు లభించింది. ఈ విధ్యార్థి గుడిపాడులోని శంకరాచార్య హైస్కూల్‌కు చెందిన వాడు. 10వ తరగతీ పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు 589మార్కులు సాధించి మండలంలో ప్రధమంగా నిలిచాడు. అలాగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలలో 120మార్కులకు గాను 110 మార్కులు సాధించాడు. తమ పాఠశాల విధ్యార్థికి ప్రతిభా అవార్డు రావడం పట్ల కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి విధ్యార్థిని అభినందించారు. అలాగే గ్రామస్థులు, తోటి విధ్యార్థులు, అధ్యాపకులు అతనికి అభినందనలు తెలిపారు.

## కోదండరామస్వామి కళ్యాణ మహోత్సవం



**సిద్దవటం జూన్ 6 ప్రభాతవార్త**

సిద్దవటంలోని దిగువపేటలో ప్రధాన రహదారి పక్కన ఉన్న పురాతన కోదండరామస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. కోదండరామస్వామి ఆలయానికి రూ.7 లక్షలతో స్థానికులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విశ్రాంత పీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కోవెలకు తాను రూ.3 లక్షలు, గ్రామస్థులు రూ.4 లక్షలు అందించారని, వీటితో మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నుండి ప్రారంభమయ్యాయన్నారు. ఆలయ పునః నిర్మాణానికి కృషి చేసిన విశ్రాంత పీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం, అక్కి శెట్టి, రత్నం లను క్రీ. శే. మాజీ సర్పంచ్ సాదా సుబ్బరాయుడు కుమారులు సాదా సురేష్ బాబు, మహేష్ బాబులు వారిని, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య దంపతులు, కొలిశెట్టి కృష్ణ కుటుంబీకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజావేధికలో ఎమ్మెల్యే

**మదనపల్లె, జూన్ 6 ప్రభాతవార్త :**

ప్రజాసమస్యల పరిష్కారం దిశగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజావేధిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను గడువులోపు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. గ్రామాల్లో ప్రజా అవసరాల మేరకు ప్రజలకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలు గ్రీవెన్స్ సెల్‌లో విన్నవించిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు ముందస్తు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రూరల్ మండలంలోని వసలపల్లె పంచాయితీ కాకరకాయలపల్లె నందు జరిగిన ఆంజినేయస్వామి ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘణస్వాగతం పలికి పూజల్లో తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రామసముద్రం మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

**పీలేరు జూన్ 6 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వాల్మీకిపురం పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ బోయకొండగంగమ్మ ఆలయంలో శుక్రవారం బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది ప్రతిష్ఠా కార్యక్రమంలో తెదేపా నాయకులతో కలసి మార్కెటు కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమోళి హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో విగ్రహప్రతిష్ఠ, గణపతి, శాంతిహోమాలు నిర్వహించారు ఆనంతరం అమ్మవారికి విశేషాలంకరణతో పాటు పుష్పాలంకరణ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్రెడ్డి, తెదేపానాయకులు పీవీ నారాయణ, కోసూరి రమేష్ కేకే, బొక్కసం ఆనంద, వేదపండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయకమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి





రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్

కడప జిల్లా

మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, సికెదిన్నె, కొండాపురం

ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086